14-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ అనాది సంబంధము సోదర సంబంధము, మీరు సాకారంలో సోదర-సోదరీలు, అందుకే మీకు ఎప్పుడూ వికారీ దృష్టి ఉండకూడదు"

ప్రశ్న:- విజయీ అష్ట రత్నాలుగా ఎవరు అవుతారు? వారి విలువ ఏమిటి?

జవాబు:- ఎవరి మనస్సులోనైతే వికారీ ఆలోచనలు ఉండవో, పూర్తిగా పవిత్ర దృష్టి కలవారిగా ఉంటారో, వారే అష్ట రత్నాలుగా అవుతారు అనగా కర్మాతీత అవస్థను పొందుతారు. వారికి ఎంత ఎక్కువ విలువ ఉంటుందంటే ఎప్పుడైనా, ఎవరిపైనైనా గ్రహచారం కూర్చుంటే వారికి అష్ట రత్నాల ఉంగరాన్ని ధరింపజేస్తారు. దీనితో గ్రహచారం తొలగిపోతుంది అని భావిస్తారు. అష్ట రత్నాలుగా అయ్యేవారు దూర దృష్టి కల బుద్ధి ఉన్న కారణంగా పరస్పరంలో సోదరులము అన్న స్మృతిలో నిరంతరము ఉంటారు.

ఓం శాంతి. ఆత్మిక పిల్లలకు తెలుసు. వారి పేరేమిటి? బ్రాహ్మణులు. బ్రహ్మాకుమారులు మరియు కుమారీలు ఎంతోమంది ఉన్నారు, తద్వారా వీరు దత్తత తీసుకోబడ్డ పిల్లలు అని ఋజువు అవుతుంది ఎందుకంటే వీరంతా ఒకే తండ్రికి పిల్లలు, కావున తప్పకుండా దత్తత తీసుకోబడ్డవారు. బ్రహ్మాకుమార-కుమారీలైన మీరే దత్తత తీసుకోబడ్డ పిల్లలు. ఎంతోమంది పిల్లలున్నారు. ఒకరేమో ప్రజాపిత బ్రహ్మా యొక్క పిల్లలు మరియు ఇంకొకరు పరమపిత పరమాత్మ శివుని యొక్క పిల్లలు, తప్పకుండా వారికి పరస్పరంలో సంబంధం ఉంది ఎందుకంటే వారి పిల్లలు ఆత్మిక పిల్లలు మరియు వీరి పిల్లలు దైహిక పిల్లలు. వారి పిల్లలుగా ఉన్నప్పుడు పరస్పరంలో సోదరులు. ప్రజాపిత బ్రహ్మాకు పిల్లలు సాకారములో సోదర-సోదరీలవుతారు. సోదర-సోదరీలకు మధ్యన వికారీ సంబంధం ఎప్పుడూ ఉండదు. మీ గురించి కూడా చెప్పుకుంటూ ఉంటారు కదా, వీరు అందరినీ సోదర-సోదరీలుగా చేస్తారు అని, తద్వారా శుద్ధమైన సంబంధం ఉంటుంది. వికారీ దృష్టి వెళ్ళకూడదు. కేవలం ఈ జన్మ కొరకు ఈ దృష్టి ఏర్పడినట్లయితే ఇక తర్వాత భవిష్యత్తులో ఎప్పుడూ వికారీ దృష్టి ఏర్పడదు. అలాగని అక్కడ సోదరీ-సోదరులుగా భావిస్తారని కాదు. అక్కడైతే మహారాజా-మహారాణులు ఎలా ఉంటారో, అలాగే ఉంటారు. మనం పురుషోత్తమ సంగమయుగంలో ఉన్నామని మరియు మనమందరము సోదర-సోదరీలమని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. ప్రజాపిత బ్రహ్మా అన్న పేరైతే ఉంది కదా. ప్రజాపిత బ్రహ్మా ఎప్పుడు ఉండేవారు - ఇది ప్రపంచానికి తెలియదు. మీరు ఇక్కడ కూర్చున్నారు, మనం పురుషోత్తమ సంగమయుగీ బి.కె.లము అని మీకు తెలుసు. ఇప్పుడు దీనిని ధర్మం అని అనరు, ఇక్కడ కులం యొక్క స్థాపన జరుగుతోంది. మీరు బ్రాహ్మణ కులానికి చెందినవారు. బ్రహ్మాకుమార-కుమారీలమైన మేము తప్పకుండా ఒక్క ప్రజాపిత బ్రహ్మా యొక్క సంతానమని మీరు చెప్పవచ్చు. ఇది కొత్త విషయం కదా. మేము బి.కె.లము అని మీరు చెప్పవచ్చు. వాస్తవానికి మనమందరము సోదరులము. ఒక్క తండ్రి పిల్లలము. వారి విషయములో దత్తత తీసుకోబడ్డ పిల్లలు అని అనరు. ఆత్మలమైన మనం వారికైతే అనాది సంతానము. ఆ పరమపిత పరమాత్మ సుప్రీమ్ సోల్. ఇంకెవ్వరికీ 'సుప్రీమ్' అన్న పదం ఉపయోగించము. సుప్రీమ్ అని సంపూర్ణ పవిత్రమైనవారినే అనడం జరుగుతుంది. అందరిలోనూ పవిత్రత ఉంది అని అనరు. ఈ సంగమంలో పవిత్రతను నేర్చుకుంటారు. మీరైతే పురుషోత్తమ సంగమయుగ నివాసులు. కలియుగ నివాసులు, సత్యయుగ నివాసులు అని అనడం జరుగుతుంది కదా. సత్యయుగం, కలియుగం గురించైతే చాలామందికి తెలుసు. ఒకవేళ దూర దృష్టి కల బుద్ధి ఉన్నట్లయితే అర్థం చేసుకోగలరు. కలియుగం మరియు సత్యయుగం మధ్యలో ఉన్నదానిని సంగమయుగము అని అంటారు. శాస్త్రాలలో మళ్ళీ ప్రతి యుగంలోనూ వస్తారు అని అనేసారు. నేను ప్రతి యుగములోనూ రాను అని తండ్రి అంటారు. మేము పురుషోత్తమ సంగమయుగీ బ్రహ్మాకుమార-కుమారీలము, మేము సత్యయుగములోనూ లేము, కలియుగములోనూ లేము అని మీ బుద్ధిలో ఇది ఉండాలి. సంగమం తర్వాత సత్యయుగం తప్పకుండా వస్తుంది.

మీరు ఇప్పుడు సత్యయుగంలోకి వెళ్ళేందుకు పురుషార్థం చేస్తున్నారు. పవిత్రత లేకుండా అక్కడకు ఎవరూ వెళ్ళలేరు. ఈ సమయంలో మీరు పవిత్రంగా అయ్యేందుకు పురుషార్థులుగా ఉన్నారు. అందరూ అయితే పవిత్రంగా లేరు. చాలామంది పతితంగా కూడా ఉంటారు. నడుస్తూ-నడుస్తూ పడిపోతారు, మళ్ళీ తెలియకుండా వచ్చి అమృతాన్ని తాగుతారు. వాస్తవానికి ఎవరైతే అమృతాన్ని వదిలి విషాన్ని తింటారో, వారిని కొంతకాలం వరకు రానివ్వరు. కానీ అమృతాన్ని పంచినప్పుడు వికారీ అసురులు రహస్యంగా వచ్చి కూర్చునేవారు అన్న గాయనం కూడా ఉంది. ఇంద్ర సభలోకి ఇటువంటి అపవిత్రులు వచ్చి కూర్చుంటే వారికి శాపం తగులుతుంది అని అంటారు. ఒక దేవకన్య ఒక వికారిని

తీసుకువచ్చినట్లుగా ఒక కథను కూడా చెప్తారు, ఆ తర్వాత వారి పరిస్థితి ఏమయ్యింది? వికారులైతే తప్పకుండా పడిపోతారు. ఇది అర్థం చేసుకోవలసిన విషయము. వికారులు ఎక్కలేరు. వారు రాయిగా అయ్యారు అని అంటారు. ఇప్పుడు మనుష్యులు రాళ్ళుగా లేక వృక్షాలుగా అవుతారని కాదు. రాతిబుద్ధి కలవారిగా అయిపోయారు. పారసబుద్ధి కలవారిగా అయ్యేందుకు ఇక్కడకు వస్తారు, కానీ దాచిపెట్టి విషాన్ని తాగినట్లయితే రాతిబుద్ధి కలవారిగానే ఉండిపోతారని అర్థమవుతుంది. ఇది ఎదురుగా అర్థం చేయించడం జరుగుతుంది, శాస్త్రాలలోనైతే అలా ఏవో కూర్చుని రాసేసారు. ఇంద్ర సభ అన్న పేరును పెట్టారు. అక్కడ పుఖరాజ్ పరి అని, రకరకాల దేవకన్యలను చూపిస్తారు. రత్నాలలో కూడా నంబరువారుగా ఉంటాయి కదా. కొన్ని చాలా మంచి రత్నాలు, కొన్ని సాధారణమైనవి ఉంటాయి. కొన్నింటి విలువ తక్కువగా ఉంటుంది, కొన్నింటిది ఎక్కువగా ఉంటుంది. 9 రత్నాల ఉంగరాలను కూడా ఎన్నో తయారుచేస్తారు. అడ్వర్టయిజ్ చేస్తారు. పేరైతే రత్నమనే ఉంటుంది. ఇక్కడ కూర్చున్నారు కదా. కానీ వారిలో కూడా వీరు వజ్రము, వీరు పచ్చ, వీరు కెంపు, వీరు పుష్యరాగము, వీరంతా కూడా కూర్చున్నారు అని అంటారు. రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. వాటి విలువలో కూడా ఎంతో తేడా ఉంటుంది. అలాగే మళ్ళీ పుష్పాలతో పోల్చడం జరుగుతుంది. వాటిలో కూడా వెరైటీ ఉంటుంది. ఎవరెవరు పుష్పాలో పిల్లలకు తెలుసు. బ్రాహ్మణీలు పండాలుగా అయి వస్తారు, వారు మంచి పుష్పంగా ఉంటారు. కొన్ని సార్లు అయితే విద్యార్థులు కూడా అర్థం చేయించడంలో చాలా చురుకుగా ఉంటారు. బాబా బ్రాహ్మణీకి పుష్పాన్ని ఇవ్వకుండా వారికి ఇస్తారు. నేర్పించేవారికన్నా కూడా వారిలో గుణాలు చాలా మంచివి ఉంటాయి. ఎటువంటి వికారము ఉండదు. కొందరిలో అవగుణాలు ఉంటాయి - క్రోధం యొక్క భూతము, లోభం యొక్క భూతము... కావున వీరు ఫేవరేట్ (మనసుకు నచ్చిన) పండా, వీరు సెకండు నంబరువారు అని తండ్రికి తెలుసు. పండాలు ఏ జిజ్ఞాసువులనైతే తీసుకువస్తారో, ఆ జిజ్ఞాసువులు ఎంతైతే ఫేవరేట్ గా ఉంటారో, ఆ పండాలు అంత ఫేవరేట్ గా ఉండరు. నేర్పించేవారు మాయ పంజాలోకి వచ్చి వికారాలలోకి వెళ్ళిపోతారు, ఇలా కూడా ఉంటారు. ఎంతోమందిని ఊబి నుండి బయటకు తీసి స్వయం చిక్కుకుని మరణించేవారు కూడా ఉన్నారు. మాయ చాలా శక్తివంతమైనది. పిల్లలు కూడా అర్థం చేసుకుంటారు, వికారీ దృష్టి ఎంతో మోసగిస్తుంది. ఎప్పటివరకైతే వికారీ దృష్టి ఉంటుందో అప్పటివరకు సోదర-సోదరీలుగా భావించడం అనే డైరెక్షన్ ఏదైతే లభించిందో అది కూడా నడవదు. పవిత్ర దృష్టి మారి వికారీ దృష్టిగా అయిపోతుంది. ఎప్పుడైతే వికారీ దృష్టి తొలగిపోయి పక్కా పవిత్ర దృష్టి తయారవుతుందో అప్పుడు దానిని కర్మాతీత అవస్థ అని అంటారు. ఇంతగా స్వయాన్ని చెక్ చేసుకోవాలి. కలిసి ఉంటూ కూడా వికారీ దృష్టి వెళ్ళకూడదు. ఇక్కడ మీరు సోదర-సోదరీలుగా అవుతారు, జ్ఞాన ఖడ్గం మధ్యలో ఉంది. మనమైతే పవిత్రంగా ఉండే పక్కా ప్రతిజ్ఞను చేయాలి. కానీ బాబా, ఆకర్షణ కలుగుతోంది అని వ్రాస్తారు, ఆ అవస్థ ఇంకా పక్కా అవ్వలేదు. ఇది కూడా ఉండకూడదు అని పురుషార్థం చేస్తూ ఉంటారు. ఎప్పుడైతే పూర్తి పవిత్ర దృష్టి ఏర్పడుతుందో అప్పుడే విజయాన్ని పొందగలుగుతారు. అవస్థ ఎలా ఉండాలంటే, ఎటువంటి వికారీ సంకల్పం కూడా ఉత్పన్నమవ్వకూడదు, దీనినే కర్మాతీత అవస్థ అని అంటారు. ఇదే గమ్యము.

ఎంత అద్భుతమైన మాల తయారవుతుంది. 8 రత్నాల మాల కూడా ఉంటుంది. పిల్లలైతే లెక్కలేనంతమంది ఉన్నారు. ఇక్కడ సూర్యవంశీ - చంద్రవంశీ రాజ్య వంశము స్థాపన అవుతుంది. వారందరిలోనూ ఫుల్ పాస్ అయ్యి స్కాలర్షిప్ తీసుకునేవారు 8 రత్నాలు వెలువడుతారు. మధ్యలో మళ్ళీ వారిని రత్నాలుగా తయారుచేసే వజ్రమైన 'శివబాబా' ను పెడతారు, వారు ఇటువంటి రత్నాలను తయారుచేసారు. గ్రహచారం కూర్చున్నా కూడా 8 రత్నాల ఉంగరాన్ని ధరిస్తారు. ఈ సమయంలో భారత్ పై రాహువు యొక్క గ్రహచారం ఉంది. మొదట వృక్షపతి అనగా బృహస్పతి దశ ఉండేది. మీరు సత్యయుగీ దేవతలుగా ఉండేవారు, విశ్వంపై రాజ్యం చేసేవారు. తర్వాత రాహు దశ కూర్చుంది. మనపై బృహస్పతి దశ ఉండేదని ఇప్పుడు మీకు తెలుసు, వారి పేరు వృక్షపతి. షార్ట్ లో బృహస్పతి అని అంటారు. మనపైన తప్పకుండా బృహస్పతి దశ ఉండేది, అప్పుడు మనం విశ్వానికి యజమానులుగా ఉండేవారము, ఇప్పుడు రాహు దశ కూర్చుంది, మనం గవ్వతుల్యంగా అయ్యాము. ఇదైతే ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోగలరు. అడగవలసిన అవసరం కూడా లేదు. ఈ పరీక్షలో పాస్ అవుతామా అని గురువులు మొదలైనవారిని అడుగుతారు. ఇక్కడ కూడా, మేము పాస్ అవుతామా అని బాబాను అడుగుతారు. నేను అంటాను, ఒకవేళ ఇటువంటి పురుషార్థంతో నడుస్తూ ఉన్నట్లయితే ఎందుకు పాస్ అవ్వరు. కానీ మాయ చాలా శక్తివంతమైనది. తుఫానులలోకి తీసుకువచ్చేస్తుంది. ఈ సమయంలోనైతే బాగున్నారు, ముున్ముందు తుఫానులు చాలా వచ్చినట్లయితే? ఇప్పుడు మీరు యుద్ధ మైదానంలో ఉన్నారు, కావున మేము గ్యారంటీ ఎలా ఇవ్వగలము? ఇంతకుముందు మాలను తయారుచేసేవారు, ఎవరినైతే 2-3 నంబర్లలో పెట్టేవారో, వారు లేరు. పూర్తిగా ముల్లులా అయిపోయారు. కావున తండ్రి - బ్రాహ్మణుల మాల తయారవ్వజాలదు అని అన్నారు. యుద్ధ మైదానంలో ఉన్నారు కదా. ఈ రోజు బ్రాహ్మణులుగా ఉన్నారు, రేపు శూద్రులుగా అయిపోతారు, వికారాలలోకి

వెళ్ళారు అంటే శూద్రులుగా అయినట్లు. రాహు దశ కూర్చుంది. బృహస్పతి దశ కొరకు పురుషార్థం చేసేవారు, వృక్షపతి చదివించేవారు. నడుస్తూ-నడుస్తూ మాయ చెంపదెబ్బ తగిలింది, ఇక రాహుదశ కూర్చుండిపోయింది. ద్రోహులుగా అయిపోతారు. ఇలా అన్ని చోట్ల జరుగుతుంది. ఒక రాజ్యం నుండి ఇంకొక రాజ్యంలోకి వెళ్ళి శరణు తీసుకుంటారు. వీరు మనకు ఉపయోగపడతారా అని వాళ్ళు కూడా చూస్తారు, అప్పుడు శరణు ఇస్తారు. ఇలా ఎంతోమంది ద్రోహులుగా అవుతారు, విమానం సహితంగా ఇతర రాజ్యములోకి వెళ్ళి కూర్చుంటారు. ఆ తర్వాత వారు విమానాన్ని తిరిగి ఇచ్చేస్తారు, ఆ వ్యక్తికి శరణు ఇస్తారు. విమానాన్ని ఏమైనా శరణులోకి తీసుకుంటారా, అది అవతలివారి ప్రాపర్టీ కదా. వారి వస్తువును వారికి తిరిగి ఇచ్చేస్తారు. ఇకపోతే, మనుష్యులు, మనుష్యులకు శరణు ఇస్తారు.

ఇప్పుడు పిల్లలైన మీరు తండ్రి వద్దకు శరణు తీసుకునేందుకు వచ్చారు. నా పరువును కాపాడండి అని అంటారు. నన్ను వీరు వివస్త్రగా చేస్తున్నారు, పతితముగా అవ్వడం నుండి రక్షించండి అని ద్రౌపది పిలిచింది. సత్యయుగంలో ఎప్పుడూ వివస్త్రగా అవ్వరు. వారినైతే సంపూర్ణ నిర్వికారులు అనే అంటారు. చిన్న పిల్లలైతే నిర్వికారులుగానే ఉంటారు. ఈ గృహస్థ వ్యవహారంలో ఉంటూ సంపూర్ణ నిర్వికారులుగా ఉంటారు. స్త్రీ-పురుషులు కలిసే ఉంటారు, అయినా కూడా నిర్వికారులుగా ఉంటారు, అందుకే మేము నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతున్నామని అంటారు. అది నిర్వికారీ ప్రపంచము, అక్కడ రావణుడు లేడు. దానిని రామ రాజ్యం అని అంటారు. రామ అని శివబాబాను అంటారు. రామ నామాన్ని జపించడం అంటే అర్థము, తండ్రిని స్మృతి చేయడము. రామ-రామ అని అన్నప్పుడు బుద్ధిలో నిరాకారుడే ఉంటారు. రామ-రామ అని అంటారు, సీతను వదిలేస్తారు. అలాగే శ్రీకృష్ణుని పేరును తీసుకుంటారు, రాధను వదిలేస్తారు. ఇక్కడైతే తండ్రి ఒక్కరే, వారు, నన్నొక్కరినే స్మృతి చేయండి అని అంటారు. శ్రీకృష్ణుడిని పతిత-పావనుడు అని అనరు. బాల్యంలో రాధ-కృష్ణులు సోదరీ-సోదరులుగా కూడా ఉండేవారు కాదు. వారు వేర్వేరు రాజ్యాలకు చెందినవారు. పిల్లలైతే శుద్ధంగానే ఉంటారు. బాబా కూడా అంటారు - పిల్లలైతే పుష్పాలు, వారిలో వికారీ దృష్టి ఉండదు. ఎప్పుడైతే పెద్దవారిగా అవుతారో అప్పుడు దృష్టి వెళ్తుంది, అందుకే పిల్లలు మరియు మహాత్ములు సమానమైనవారు అని అంటారు. కానీ పిల్లలు మహాత్ముల కన్నా కూడా ఉన్నతమైనవారు. మహాత్ములకు, మేము భ్రష్టాచారం ద్వారా జన్మించాము అన్నదైనా తెలుసు. చిన్న పిల్లలకు ఇది తెలియదు. కొడుకు తండ్రికి చెందినవాడిగా అయ్యాడు అంటే ఇక వారసత్వం తప్పకుండా ఉంటుంది. మీరు విశ్వ రాజధానికి యజమానులుగా అవుతారు. ఇది నిన్నటి విషయమే, మీరు విశ్వానికి యజమానులుగా ఉండేవారు. ఇప్పుడు మళ్ళీ మీరు అలా అవుతారు. అంతటి ప్రాప్తి లభిస్తుంది. అటువంటప్పుడు స్త్రీ-పురుషులు సోదరీ-సోదరులుగా అయి పవిత్రంగా ఉంటే అదేమంత పెద్ద విషయము. ఎంతో కొంత శ్రమ కూడా చేయాలి కదా. అయితే, నంబరువారు పురుషార్థానుసారముగా ఇప్పుడు బృహస్పతి దశలోకి వెళ్తారు. స్వర్గంలోకైతే వెళ్తారు, కానీ చదువు ద్వారా కొందరు ఉన్నత పదవిని పొందుతారు, కొందరు మధ్యమ పదవిని పొందుతారు, కొందరు పుష్పంగా అవుతారు, కొందరు ఇంకో విధంగా అవుతారు. ఇది తోట కదా. మరి పదవులు కూడా అటువంటివే పొందుతారు. అటువంటి పుష్పాలుగా అయ్యేందుకు పురుషార్థం ఎంతో చేయాలి, అందుకే పిల్లలకు చూపించేందుకు బాబా పుష్పాలను తీసుకువస్తారు. తోటలోనైతే అనేక రకాల పుష్పాలుంటాయి. సత్యయుగం పుష్పాల తోట మరియు ఇది ముళ్ళ అడవి. ఇప్పుడు మీరు ముళ్ళ నుండి పుష్పాలుగా అయ్యే పురుషార్థం చేస్తున్నారు. ఒకరికొకరు ముళ్ళు గుచ్చుకోవడం నుండి రక్షించుకునే పురుషార్థం చేస్తున్నారు, ఎవరు ఎంతగా పురుషార్థం చేస్తారో అంతగా విజయాన్ని పొందుతారు. ముఖ్యమైన విషయం, కామంపై విజయాన్ని పొందడం ద్వారానే జగజ్జీతులుగా అవుతారు. ఇది పిల్లలపై ఆధారపడి ఉంది. యవ్వనంలో ఉన్నవారు చాలా శ్రమించవలసి ఉంటుంది, వృద్ధులు తక్కువగా శ్రమించవలసి ఉంటుంది, వానప్రస్థావస్థలో ఉన్నవారు ఇంకా తక్కువ, పిల్లలు చాలా తక్కువ శ్రమించవలసి ఉంటుంది.

మనకు విశ్వ రాజ్యాధికారం యొక్క ఆస్తి లభిస్తుంది అని మీకు తెలుసు, దాని కోసం ఒక్క జన్మ పవిత్రంగా ఉంటే నష్టమేమిటి. వారిని బాల బ్రహ్మచారి అని అంటారు. అంతిమం వరకు పవిత్రముగా ఉంటారు. ఎవరైతే పవిత్రముగా అయ్యారో, వారికి తండ్రి యొక్క ఆకర్షణ కలుగుతుంది, పిల్లలకు బాల్యం నుండే జ్ఞానం లభిస్తూ ఉన్నట్లయితే రక్షించబడవచ్చు. చిన్న పిల్లలు అమాయకులుగా ఉంటారు కానీ మళ్ళీ బయట స్కూలు మొదలైనవాటిలో సాంగత్యపు రంగు అంటుకుంటుంది. సత్యమైన సాంగత్యం తీరానికి చేరుస్తుంది, చెడు సాంగత్యం ముంచేస్తుంది. నేను మిమ్మల్ని తీరానికి, శివాలయంలోకి తీసుకువెళ్తాను అని తండ్రి అంటారు. సత్యయుగం పూర్తిగా కొత్త ప్రపంచము. చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు, ఆ తర్వాత వృద్ధి చెందుతారు. అక్కడైతే చాలా కొద్దిమంది దేవతలే ఉంటారు. కావున

కొత్త ప్రపంచంలోకి వెళ్ళే పురుషార్థం చేయాలి. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రికి ఇష్టమైనవారిగా అయ్యేందుకు గుణవంతులుగా అవ్వాలి. మంచి-మంచి గుణాలను ధారణ చేసి పుష్పంగా అవ్వాలి. అవగుణాలను తొలగించి వేయాలి. ఎవరికీ ముళ్ళు గుచ్చకూడదు.

2. ఫుల్ పాస్ అయ్యేందుకు లేక స్కాలర్షిప్ తీసుకునేందుకు ఎటువంటి అవస్థను తయారుచేసుకోవాలంటే, ఏదీ గుర్తుకు రాకూడదు, పూర్తి పవిత్ర దృష్టి తయారవ్వాలి. సదా బృహస్పతి దశ తయారై ఉండాలి.

వరదానము:- బ్రాహ్మణ జీవితంలో సర్వ ఖజానాలను సఫలం చేసుకొని సదా ప్రాప్తి సంపన్నులుగా తయారయ్యే సంతుష్టమణి భవ

బ్రాహ్మణ జీవితంలో అన్నింటికంటే అతి పెద్ద ఖజానా సంతుష్టంగా ఉండడము. ఎక్కడైతే సర్వ ప్రాప్తులు ఉంటాయో అక్కడ సంతుష్టత ఉంటుంది మరియు ఎక్కడైతే సంతుష్టత ఉంటుందో అక్కడ అన్నీ ఉంటాయి. ఎవరైతే సంతుష్టత యొక్క రత్నాలుగా ఉంటారో, వారు సర్వ ప్రాప్తి స్వరూపులుగా ఉంటారు, పొందాల్సినదేదో పొందేసాను... అన్నది వారి పాట. ఈ విధంగా సర్వ ప్రాప్తి సంపన్నులుగా అయ్యేందుకు విధి ఏమిటంటే - లభించిన సర్వ ఖజానాలను ఉపయోగించడము ఎందుకంటే ఎంతగా సఫలం చేసుకుంటారో అంతగా ఖజానాలు పెరుగుతూ ఉంటాయి.

స్లోగన్:- ఎవరైతే సదా మంచి రూపీ ముత్యాలనే ఏరుతారో, అవగుణాల రూపీ రాళ్ళను తీసుకోరో వారినే హోలీహంసలు అని అంటారు.